క్లుప్తంగా

క్రీడా సామగ్రి బహూకరణ

జరుగుమల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో ప్రావీణ్యాన్ని సాధించాలని, తద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చని గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ నల్లపురెడ్డి రవిచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కె.బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.20 వేల విలువైన క్రీడా సామగ్రిని బహూకరించారు.

ఈవ్‌టీజింగ్ చట్టరీత్యా నేరం

సింగరాయకొండ: విద్యార్థులు తమ కెరీర్‌పై దృష్టి సారించాలే తప్ప ఈవ్‌టీజింగ్‌కు పాల్పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని ఎస్సై టి శ్రీరామ్ సూచించారు. స్థానిక అమృత ఇంటర్మీడియెట్ కాలేజీలో శుక్రవారం ఈవ్‌టీజింగ్-చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అర్జీల పురోగతిపై జేసీ పరిశీలన

కనిగిరి రూరల్: ఇటీవల కనిగిరిలో జరిగిన డివిజనల్ స్థాయి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల పురోగతి పై జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం పరిశీలన చేశారు. ఆర్డీఓ టి. అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తితో మెలగాలి

నేరుడుపల్లి, (కనిగిరి రూరల్): ప్రతి ఒక్కరూ దేశ భక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. నేరుడుపల్లిలో శుక్రవారం అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో మాట్లాడుతూ మాతృభూమి కోసం సర్వస్వం త్యాగం చేసిన ధనులకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం, మట్టితో ప్రతిజ్ఞ కార్యక్రమాలను చేపట్టారు. తొలుత స్వాతంత్ర్య సమర యోధుల చిత్ర పటాలకు నివాళులర్పించారు. ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతంరెడ్డి, కన్వీనర్ జి. బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, యర్రంరెడ్డి బాల నర్సారెడ్డి, మోహన్‌రెడ్డి, జేఎసీ కన్వీనర్ సుదర్శన్ పాల్గొన్నారు.

మహాత్ముల త్యాగాలతో స్వాతంత్ర్యం

సీఎస్‌పురం (పామూరు): ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ఘనంగా నిర్వహించాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఈశ్వరమ్మ తలిపారు. సీఎస్‌పురం సచివాలయం వద్ద నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి బజాజ్ బుజ్జి, చిట్టిబోయిన వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి వాణి, రాంప్రసాదు, పాములపాటి నరసింహులు, ఏపీఎం గంటా విద్యాసాగర్, పొట్టేండ్ల మాలకొండయ్య, ఇర్రి మస్తాన్ రెడ్డి పాల్గొన్నారు.


నేరుడుపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పీసీపల్లి: నేటి యువత మహాత్ముల బాటలో నడవాలని ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి పిలుపునిచ్చారు. గుదేవారిపాలెం, చినవరిమడుగు, తలకొండపాడులో పలు కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. ఏపీవో సుబ్బారావు తదితరులున్నారు.

ఉలవపాడు: అజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా చాకిచర్లలో నాభూమి-నాదేశం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గ్రామ సచివాలయ ఆవరణలో మొక్కలు నాటారు. శిలాఫలకం ఆవిష్కరించారు. ఎంపీడీఓ చెంచమ్మ, ఎస్సై బాజిరెడ్డి, సర్పంచ్ విజయమ్మ, సచివాలయ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: మండలంలోని అయ్యన్నకోట, అయ్యవారిపల్లె, కోడిగుంపల గ్రామాల్లో ఎంపీడీవో ఊట్ల శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డిల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయ బాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, తాళ్ల నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

కొండపి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. మండలంలోని పెరిదేపి గ్రామంలో జగనన్న లేఔట్‌లో నిర్మాణ పనులను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. కాలనిలో 56 గృహాలు మంజూరు కాగా 21 ఇళ్ల నిర్మాణం ఎందుకు ప్రారంభించలేదని కలెక్టర్ ప్రశ్నించారు. లబ్ధిదారులు చెప్పిన కారణాలు విని ఇది సరైన విధానం కాదన్నారు. వెంటనే ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని హౌసింగ్ ఏఈ భూపతికి కలెక్టర్ సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపడితే మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. ముందుగా స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన నా భూమి-నా దేశం కార్యక్రమంలో అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

గురుకులంలో నీటి సమస్య పరిష్కరించాలి

స్థానిక బాలికల గురుకుల జూనియర్ కళాశాల్లో నీటి సమస్యను పరిష్కరించాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరిస్తామని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.


పెరిదేపిలో ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జరుగుమల్లి: మండలంలోని వర్ధినేనివారిపాలెం, చతుకుపాడు, ఎస్ఎస్ కంద్రిక గ్రామాల్లో నా మట్టి- నా దేశం కార్యక్రమంలో భాగంగా అమరవీరులకు చిహ్నంగా శిలాఫలకాన్ని ఎంపీడీఓ కె.జలజాక్షి ఆవిష్కరించారు. ఏపీఎం కొక్కిలిగడ్డ నాగరాజు, ఎస్ఎస్.కంద్రిక సర్పంచ్ బొట్లగుంట మాల్యాద్రి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని సూరారెడ్డిపాలెంలో ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నా మట్టి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. జయవరం గ్రామంలో సర్పంచి మల్లవరపు పేరమ్మ ఆధ్వర్యంలో మాజీ సైనికుడు మల్లవరపు వెంకట సుబ్బారెడ్డి, అయినంపూడి చంద్రమ్మను ఘనంగా సత్కరించారు. అనంతరం మొక్కలు నాటి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

మద్దిపూడి: మండలంలోని రావిళ్లవారిపాలెం గ్రామ సచివాలయ ఆవరణలో సర్పంచ్ బొట్లగుంట రాంబాబు ఆధ్వర్యంలో మట్టిపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ ఆవరణలో సర్పంచ్‌తో కలిసి ఎంపీడీఓ బ్రహ్మయ్య మొక్కలు నాటారు. ఏపీఎం రాంబాబు, పంచాయతీ కార్యదర్శి నాగార్జునరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చిరొట్ట పైర్లతో భూమి సారవంతం

టంగుటూరు: పచ్చిరొట్ట పైర్లు సాగుతో భూమి సారవంతం అవుతుందని పొగాకు వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వేలం కేంద్రంలో పొగాకు రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. శివపురం, గొర్లమిట్ట, మట్టిపాడు గ్రామాల రైతులు 1,206 బేళ్ల తీసుకురాగా 1,127 కొనుగోలయ్యాయి. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.267.72 పలికిందని వేలం నిర్వహణాధికారి తెలిపారు.

జగనన్న పాలవెల్లువతో పాడి రైతులకు లబ్ధి

టంగుటూరు: జగనన్న పాల వెల్లువతో పాడిరైతులకు లబ్ధి చేకూరుతోందని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబీరాణి పేర్కొన్నారు. మండలంలోని మర్లపాడు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న పాల వెల్లువ గ్రామ సభకు పశుసంవర్ధక శాఖ జేడీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొణిజేడు పశుసంవర్ధక శాఖ డాక్టర్ అనీల్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

కనిగిరి రూరల్: రైతు సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ప్రధాన మంత్రి కృషి సంచాయీ యోజన పథకం కింద డబ్ల్యూడీసీ (పీఎంకేఎస్‌వై -2 ఓ) ఉత్పాదక పెంపుదల (పీఎస్‌ఐ) కార్యక్రమంలో భాగంగా పీసీపల్లి మండలం మారెళ్ల ప్రాజెక్టు పరిధిలోని 7 పంచాయతీల రైతులకు శుక్రవారం పనిముట్లు పంపిణీ చేశారు. సుమారు రూ. 8 కోట్ల పనిముట్లు మంజూరు కాగా తొలి విడతగా 134 మంది రైతులకు అందించారు. ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ, అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతంరెడ్డి, మండల కన్వీనర్ జి. బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, ఓకేరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుదర్శన్, సర్పంచ్ మల్లికార్జున, యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, బాల నర్సారెడ్డి, రవి, గుర్రం మాల్యాద్రి, మేకల మాల్యాద్రి, భాస్కర్, అలవల నర్సింహారెడ్డి, రమేష్, మహేష్ నాగ్ ఉండేల వెంగళరెడ్డి, ఎం నరేంద్ర, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, ఏపీఓ సుబ్బారావు, కె. రాజేష్ కుమార్ పాల్గొన్నారు.


మారెళ్ల: యంత్ర పరికరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

సమన్వయంతో పనిచేయండి

క్షేత్ర స్థాయిలో సమష్టిగా కలిసి పనిచేసి రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మెజార్టీ తీసుకుని రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో శుక్రవారం పీసీపల్లి మండలం వెంగలాయపల్లి, మారెళ్ల, జంగాలపల్లి, లక్ష్మక్క పల్లి పంచాయతి నాయకులతో సమీక్ష సమావేశం జరిగింది. ఎంపీపీ అత్యాల జఫన్య, పోలు జయరామిరెడ్డి, సతీష్ చౌదరి, సుదర్శన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సాగర్ జలాలు

పామూరు: ప్రజలకు ఫ్లోరైడ్ నీటి నుంచి విముక్తి కలిగించేందుకే ఇంటింటికీ కుళాయి పథకం ద్వారా సాగర్‌జలాలు అందిస్తామని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు అన్నారు. కంభాలదిన్నె పంచాయతీ పరిధిలోని రజాసాహెబ్‌పేటలో కుళాయి పనులకు శుక్రవారం వారు భూమి పూజచేసి ప్రారంభించారు. షేక్ ఖాదర్ బాషా, పోలుబోయిన నరసింహారావు, నీలం శ్రీరాములు, వెంకటేశ్వర్లు, మాలకొండయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, యర్రగొర్ల నరసింహం, నేతి మాలకొండయ్య, మల్లికార్జున పాల్గొన్నారు.


ఇంటింటికీ కుళాయి పథకం పనులను ప్రారంభిస్తున్న హుసేన్‌రెడ్డి, రాంబాబు

రెవెన్యూ మంత్రి ధర్మానకు వినతి

కనిగిరి రూరల్: మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాన్ని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్‌రావుకు అందచేశారు. కందుకూరులోని బద్దెపూడిలో కూనం రాఘవరెడ్డి నివాసంలో శుక్రవారం ఆయనతో మాట్లాడారు. కనిగిరి రెవెన్యూ డివిజన్ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 5కోట్లు నిధులు మంజూరు చేయాలని విన్నమించినట్లు తెలిపారు. తొలుత మంత్రిని చైర్మన్ గఫార్ సన్మానించారు. అలాగే జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావును స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం కలిశారు. కార్యాలయ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని విన్నవించారు. అనంతరం జేసీని సన్మానించారు.


మంత్రి ధర్మానకు వినతి పత్రం అందజేస్తున్న చైర్మన్ గఫార్

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

కనిగిరి రూరల్: రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అగ్రిల్యాబ్ ఆవరణలో వారం రోజుల నుంచి వ్యవసాయ సిబ్బందికి జరుగుతున్న శిక్షణ తరగతులను శుక్రవారం పరిశీలించారు. ఏడీఏ ఇ. వెంకట రమణ, ఏఓలు టి. శిల్ప, జి. మధు, ఏఈఓలు ఆయేషా, ఎస్‌కే రసూల్ పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ దాడులు

వెలిగండ్ల: విద్యుత్ శాఖ కనిగిరి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వెలిగండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా విద్యుత్ ఉపయోగిస్తున్న వారిపై 30 కేసులు నమోదు చేశారు. డీఈ ఆర్ ఉమాకాంత్, శ్రీనివాసరావు, ఏఈ రసూల్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

బీఎస్ఎన్ఎల్ టవర్ కోసం స్థల పరిశీలన

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో భక్తుల సౌకర్యార్థం బీఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణం కోసం శుక్రవారం కందుకూరు డీఈ పి.శ్రీనివాసరావు, పామూరు ఎస్‌డీఈ జి.లింగయ్య స్థల పరిశీలన చేసినట్లు ఆలయ ట్రస్ట్‌బోర్డ్ మాజీ వైస్ చైర్మన్ సిద్దు వెంకటరెడ్డి తెలిపారు. ఈవో నర్రా నారాయణరెడ్డి, కనిగిరి ఎస్‌డీఈ యం.రవిశంకర్, పామూరు జేటీవో బి.శివాజి, బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేస్తే గుర్తింపు

సీఎస్‌పురం (పామూరు): అంకితభావంతో పని చేస్తే వృత్తిలో తగిన గుర్తింపు సాధ్యమని ఎంఈవోలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి అన్నారు. రెడ్డిగారికొత్తపల్లె ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు కె.దానమ్మ, షేక్ రంజాన్‌బీలు ఇటీవల వేరే పాఠశాలకు బదిలీకాగా వారికి శుక్రవారం హెచ్‌ఎం గువ్వల రామక్రిష్ణ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈవోలు జె.ప్రసాదరావు, రాజాల కొండారెడ్డి, పీసీ ఉపాధ్యక్షురాలు నాగేశ్వరి, సుబ్బారావు, షేక్ నాయబ్‌రసూల్, రామసుబ్బారావు, మల్లికార్జునరాజు, ఆనంద్‌బాబు, తోట శ్రీనివాసులు, మాలకొండయ్య, సుబ్బరాయుడు, లలిత, ఐశ్వర్య, హరిబాబు, హెప్సిబా, అహ్మద్, శ్రీను, సతీష్, మస్తాన్, మల్లికార్జున, అనూష పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.3 లక్షల విరాళం

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాత సింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి హైదరాబాద్ ఫిలింనగర్ వాసి తన్నీరు పసుపు చిన్ననరసింహులు కుమారుడు రాములు, జ్యోతి దంపతులు రూ.3 లక్షల విరాళం అందజేసినట్లు ఈఓ పి.కృష్ణవేణి తెలిపారు. ఈ నిధులతో ఆలయం ఉత్తరం వైపు శాలాహారం నిర్మించనున్నట్లు ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహాచార్యులు తెలిపారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థినికి రూ.10 వేల సాయం

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2022-23 పదో తరగతి విద్యార్థిని యడవల్లి వెంకట భానుశ్రీ ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. రవాణాశాఖలో విజయవాడ అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న యం.పురేంద్ర రూ.10 వేల ఆర్థిక సాయం ప్రకటించారు. శుక్రవారం పాఠశాలలో పనిచేస్తున్న తన మిత్రుడైన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బి.వి.ఎస్.రమేష్ చేతులమీదుగా అందజేశారు.

కిసాన్ కార్డుపై రుణాలు

పీసీపల్లి: కిసాన్ కార్డుపై తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తామని పశువైద్యాధికారి పేరయ్య తెలిపారు. మండలానికి 800 మంజూరయ్యాయని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన

హనుమంతునిపాడు: నందనవనం పంచాయతీ 6వ వార్డు సభ్యుని ఎన్నికు వచ్చిన నామినేషన్ల దరఖాస్తుల పరిశీలన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎస్. రమణయ్య మాట్లాడుతూ నామినేషన్ల గడువు గురువారం నాటికి సూరిశెట్టి వెంకటశివ నారాయణ, సూరిశెట్టి పద్మవతి, ఆకుపాటి వెంకట్రావు 6వ వార్డుకు నామినేషను దాఖలా చేశారన్నారు. వాటి పరిశీలన శుక్రవారం నిర్వహించాం.

పోడియం బహూకరణ

కనిగిరి రూరల్: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు ఏఎంసీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి శుక్రవారం పోడియం బహూకరించారు. ఏఎంసీ చైర్మన్ సరితా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సాయం ఎల్లప్పుడూ అందజేస్తానన్నారు. ఉపాధ్యాయులు దాత సరితారెడ్డిని సన్మానించారు. హెచ్‌ఎం కల్వ విజయలక్ష్మి పాల్గొన్నారు.

108లో సుఖ ప్రసవం

వెలిగండ్ల: మండలంలోని పి. రాళ్లపల్లికి చెందిన పి. మాధవి 108 వాహనంలో సుఖ ప్రసవం అయింది. నాలుగో కాన్పు నిమిత్తం పురటినొప్పులు రావడంతో ఆమె బంధువులు శుక్రవారం 108 వాహనానికి ఫోన్ చేశారు. వాహనం పి. రాళ్లపల్లిగ్రామానికి వెళ్లి మాధవిని కనిగిరికి తీసుకువెళ్తుండగా మార్గ మధ్యమంలో నొప్పులు అధికం కావడంతో ఈఎంటీ విజయకుమార్, పైలెట్ రామచంద్రారెడ్డి కాన్పుచేశారు. మగశిశువుకి జన్మనిచ్చింది.

ఓట్ల పరిశీలన నిష్పక్ష పాతంగా చేయాలి

హనుమంతునిపాడు: ఇంటింటి ఓటర్ల పరిశీలన నిష్పక్ష పాతంగా చేయాలని తహసీల్దార్ ఎస్. హరిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 29 బూత్ లెవల్ అధికారులకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 21వ తేదీ లోపు ఇంటింటి ఓటర్ల పరిశీలన పూర్తి చేయాలన్నారు. వీఓఆర్డీ, షేక్ షెరీఫ్, ఏఓ క్రిష్టారావు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా

మద్దిపూడి: ఓటరు జాబితా ఇంటింటి సర్వేను ఈ నెల 21వ తేదీకల్లా జిల్లాలో నూరు శాతం పూర్తి చేయాలని ఎలక్షన్ అధికారులు, బీఎల్వోలను డిప్యూటీ కలెక్టర్‌చ ఈఆర్‌ఓ నారదముని ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎల్వోలు ఓటరు జాబితా పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఇంటికీ తిరిగి సర్వే చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ కృష్ణారావు, డీటీ జగదీష్, బీఎల్‌ఓలు ఉన్నారు.

మధ్యాహ్న భోజనం మెనూ తప్పనిసరి

జరుగుమల్లి: పాఠశాల్లో మధ్యాహ్న భోజనం మెనూ తప్పనిసరిగా పాటించాలని, ఆహారాన్ని రుచికరంగా వండాలని ఎంఈఓ నాగేంద్రవదన్ సూచించారు. తూమాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థుల వర్క్ నోటు పుస్తకాలను పరిశీలించారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు


కంకణంపాడులో బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. కంకణంపాడు, చందలూరిపాడు, పాపిరెడ్డిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ శుక్రవారం నిర్వహించారు. కంకణంపాడులో వై. నాగూర్‌యాదవ్ ఆధ్వర్యంలో స్వాగతించారు. గత టీడీపీ పాలనలో ప్రజలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఎంపీడీఓ టి. సుకుమార్, ఆరెకటికె కార్పొరేషన్ చైర్మన్ దాదా లక్ష్మీకుమారి, ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కె. పద్మావతి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, సింగిల్‌విండో చైర్మన్ కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ టి దేవసహాయం, కంకణంపాడు, వెలిగండ్ల సర్పంచులు వేమవరపు విమలమ్మ, టి సురేష్‌బాబు, ఎంపీటీసీ సభ్యులు రొండా రమణమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మారం వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై. నాగూర్‌యాదవ్, యెలికె నారాయణ, కె. వెంకట్రామయ్య, టి. నాని, మేడం ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ రాయళ్ల చిననాగయ్య, రెడా హుస్సేన్, దాదా సోమయ్య, మాలకొండరాయుడు, పాపారావు, హరికృష్ణ, బొరిగర్ల రాము, గంజి రవీంద్ర పాల్గొన్నారు.

రికవరీ అధికారి కార్యాలయము - II, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్ ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము.

31-31-21, నారాయణ భవనం, సాయిబాబాలి వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020
టెలి ఫోన్ నెం.: 0891-2957045 ఈ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

ముందస్తు అమ్మకం ప్రకటన మరియు ఈ-వేలం అమ్మకం ప్రకటన
(ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ షెడ్యూలులో రూల్ 52(2) క్రింద)
ఆర్.పి.నెం.62/2009 ఇన్ ఓ.ఏ.నెం.361/2003 మరియు ఆర్.పి.నెం.99/2012 ఇన్ ఓ.ఏ.నెం.155/2008

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఈ-ఆంధ్రా బ్యాంక్), ఎర్నాకులం శాఖ, కేరళ మరియు మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరుల మధ్య రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 లోని సెక్షన్ 19(22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, కేరళ మరియు లక్షద్వీప్ వారిచే **ఆర్.పి.నెం.62/2009 ఇన్ ఓ.ఏ.నెం.361/2003 మరియు ఆర్.పి.నెం.99/2012 ఇన్ ఓ.ఏ నెం.155/2008లో** రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడినది మరియు నిర్వహణ కొరకు దిగువ సంతకందారుకు దానిని పంపడం జరిగినది.

2. ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూళ్ళ క్రింద రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశపరచిన **రూ.1,32,21,227.37 పై. (అక్షరాల ఒక కోటి ముప్పై రెండు లక్షల ఇరవై ఒక వెయ్యి రెండు వందల ఇరవై ఏడు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీ, వ్యయాలు వగైరా దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెబ్టార్స్ నుండి రాబట్టుకొనుటకు **ఆర్.పి.నెం.62/2009లో** దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించినారు.
   1. **మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్,** 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్టనర్ జి.పద్మావతి. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.1
   2. **జి.పద్మావతి,** భర్త: జి.శ్రీనివాస్, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.2
   3. **జి.భాస్కర్ నారాయన్,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.3
   4. **జి.చంద్ర కిరణ్,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.4
   5. **జి.శ్రీనివాస్ @ శ్రీనివాసులు,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.5
   6. **వేగు కనకమహాలక్ష్మి,** భర్త: రాజమన్నార్ (లేటు), 27-23-303, బందర్ రోడ్, విజయవాడ ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.6
3. ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూళ్ళ క్రింద రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశపరచిన **రూ.1,08,74,282/-లు (అక్షరాల ఒక కోటి ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ, వ్యయాలు వగైరా దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెబ్టార్స్ నుండి రాబట్టుకొనుటకు **ఆర్.పి.నెం.99/2012లో** దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించినారు.
   1. **మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్,** 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్టనర్ జి.పద్మావతి. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.1
   2. **జి.పద్మావతి,** భర్త: జి.శ్రీనివాస్, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.2
   3. **జి.భాస్కర్ నారాయన్,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.3
   4. **జి.చంద్ర కిరణ్,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.4
   5. **జి.శ్రీనివాస్ @ శ్రీనివాసులు,** తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.5
   6. **వేగు కనకమహాలక్ష్మి,** భర్త: రాజమన్నార్ (లేటు), 27-23-303, బందర్ రోడ్, విజయవాడ ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.6
4. ఆర్.పి.నెం.62/2009లో బకాయి మొత్తం తేది.13.08.2004 నాటికి రూ.1,34,47,250.37 పై (తేది.13.08.2004 వరకు లెక్కించబడిన వడ్డీ) మరియు ఆర్.పి.నెం.99/2012లో బకాయి మొత్తం తేది.06.07.2023 నాటికి రూ.2,59,41,143.81 పై (తేది.06.07.2023 వరకు లెక్కించబడిన వడ్డీ) మరియు భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు రికవరీ ప్రొసీడింగ్స్‌లో జరిగే / చేయవలసిన ఖర్చులు.
5. కాబట్టి, సర్వీస్ ప్రొవైడర్ యొక్క **https://www.auctiontiger.net** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-ఆక్షన్ సేల్"ని స్వీకరించడం ద్వారా రికవరీ సర్టిఫికెట్ సంతృప్తికరంగా ఇక్కడ పేర్కొన్న సర్టిఫికెట్ రుణగ్రస్తుల షెడ్యూల్ ఆస్తుల విక్రయానికి దిగువ సంతకం ఆర్డర్ చేయబడింది. వేలం తేదీ, బిడ్ ఫారమ్‌ను సమర్పించడానికి చివరి తేదీ, రిజర్వు ధర, ధరావత్తు, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతి వస్తువు/ఆస్తి షెడ్యూల్‌పై ఇక్కడ పేర్కొనబడ్డాయి:

బిడ్స్ సమర్పించుటకు చివరి తేది: 12.09.2023 (సాయంత్రం 4.00 గంటలకు)
వేలం తేది: 14.09.2023

షెడ్యూల్ & ఐటమ్ నెం.	ఆస్తి విస్తీర్ణము	రిజర్వు ధర (రూపాయలలో)	ధరావత్తు (రూపాయలలో)	బిడ్ పెంపుదల మొత్తము	వేలము సమయము
షెడ్యూల్-ఎ లోని ఐటమ్ నెం.1	ఎ.15.86 సెంట్లు వ్యవసాయ భూమి	1,20,00,000/-	12,00,000/-	1,00,000/-	ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు
షెడ్యూల్-ఎ లోని ఐటమ్ నెం.2	ఎ.3.15 సెంట్లు వ్యవసాయ భూమి	30,00,000/-	3,00,000/-	25,000/-	
షెడ్యూల్-బి	ఎ.10.43 సెంట్లు వ్యవసాయ భూమి	1,14,00,000/-	11,40,000/-	1,00,000/-	

*వేలం సమయం - ప్రతి ఒక్కటి 5 నిమిషాల ఆటో పొడిగింపు నిబంధనతో అంటే ఇ-వేలం ముగింపు సమయం ఒక్కొక్కటి 5 నిమిషాలు పొడిగించబడుతుంది, వేలం ముగిసే ముందు వేలం వేస్తే.

6. విక్రయంలో, సేవా ప్రదాత యొక్క **https://www.auctiontiger.net** వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనడానికి ప్రజలను ఆహ్వానించారు. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్), సంప్రదింపు వ్యక్తి: శ్రీ ప్రవీణ్ కుమార్ థెవార్, సంప్రదింపు నంబర్. 97227 78828, ఇ-మెయిల్ ఐడి: **praveen.thevarfiaauctiontiger.net** లేదా **kerala@auctiontiger.net**.
7. ఇ-వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.auctiontiger.net** వెబ్‌సైట్ ద్వారా పాల్గొనడానికి ఉద్దేశించిన పాల్గొనేవారు/బిడ్‌దారులకు సూచించబడింది మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ కోసం సర్వీస్ ప్రొవైడర్‌ను కూడా సంప్రదించవలసి ఉంటుంది. సహాయం, విధానం, ఇ-వేలం మొదలైన వాటి గురించి ఆన్‌లైన్ శిక్షణ, వారి బిడ్ ఫారమ్‌లను సమర్పించడం మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలలో పాల్గొనడం.
8. ఉద్దేశించిన పాల్గొనేవారు ధరావత్తు మొత్తాన్ని RTGS/NEFT/Fundsల ద్వారా ఖాతా నెం.012511010000027 క్రెడిట్‌కి బదిలీ చేయాలి, ఖాతా పేరు: డిఆర్‌టి అధికారి, బ్యాంక్ & బ్రాంచ్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రా బ్యాంక్), యూనియన్ **MSME** ఫస్ట్ బ్రాంచ్, యర్నాకులం, IFSC కోడ్: **UBIN0801259** మరియు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న చివరి తేదీలో లేదా అంతకు ముందు ఇఎండి, పాన్‌కార్డ్, చిరునామా & ఐడి ప్రూఫ్ యొక్క డిపాజిట్ రుజువుతో అవసరమైన వివరాలతో బిడ్ ఫారమ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించండి మరియు బిడ్ ఫారమ్ యొక్క హార్డ్ కాపీని కూడా పంపండి. **13.09.2023 సాయంత్రం 4.00** గంటలలోపు చేరుకోవడానికి దిగువ సంతకం చేసిన వారికి రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా పైన పేర్కొన్న పత్రాల స్వీయ-ధృవీకరించబడిన కాపీలతో పాటు పూరించండి. తపాలా జాప్యాలను పట్టించుకోవడం లేదు.
9. వేలంలో పాల్గొనాలనుకునేవారు శ్రీ అశోక్ వి నారాయణ్, చీఫ్ మేనేజర్, (సంప్రదించు నెం.9324372641 మరియు ల్యాండ్ లైన్: **0484-2376920**), ఈ-మెయిల్: **ubin0801259Punionbankofindia.bank** లేదా **lawernakulameunionbankolindia.bank**, రెండు ఆస్తులను తనిఖీ చేయడం, టైటిల్ డీడ్‌ల కాపీలు మరియు తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్‌లను పరిశీలించడం మరియు వేలం విక్రయం కింద ఉన్న ఆస్తి టైటిల్ గురించి సంతృప్తి చెందడం. బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు సంబంధిత టైటిల్ డీడ్ పత్రాలను విజయవంతమైన బిడ్డర్‌కు అందజేస్తారు, ఎవరికి అనుకూలంగా అమ్మకానికి ఆమోదం లభిస్తుందో ఆ క్రింద సంతకం చేసినవారు ధృవీకరించబడతారు.

ఆస్తి వివరణ

షెడ్యూలు - ఎ : 2వ ప్రతివాది తనఖా చేసిన మరియు అమ్మకం దస్తావేజు నెం.4099, తేది.25-09-1964 ప్రకారం గల ఆస్తి.
ఐటమ్ నెం.1 : రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : అమ్మనబ్రోలు, గ్రామం : మోటుపల్లి, పట్టా నెం. : 257, సర్వే నెం.264, విస్తీర్ణం : ఎకరా 15., 86 సెంట్లు.
ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా (ప్రస్తుతము ప్రకాశం జిల్లాలోని), అమ్మనబ్రోలు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, మోటుపల్లి గ్రామం లోని సర్వే నెం.264 మరియు పట్టా నెం.257 క్రింద గల 94 ఎకరము 69 సెంట్లులో 15 ఎకరములు మరియు 86 సెంట్లు విస్తీర్ణం గల యావదాస్తి.
ఐటమ్ నెం.2 : రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : చీరాల, గ్రామం : వేటపాం, పట్టా నెం. : 589, సర్వే నెం.243/1, విస్తీర్ణం : ఎకరా 3. 15 సెంట్లు.
ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా (ప్రస్తుతము ప్రకాశం జిల్లాలోని), చీరాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వేటపాలెం గ్రామం లోని సర్వే నెం.243/1 మరియు పట్టా నెం.589 క్రింద గల 3 ఎకరముల 15 సెంట్లు విస్తీర్ణం గల యావదాస్తి.
షెడ్యూలు-బి : 5వ ప్రతివాది తనఖా చేసిన మరియు పార్టీషన్ దస్తావేజు నెం.782/1953, తేది.04-09-1953 ప్రకారం గల ఆస్తి. రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : చీరాల, తాలూకా : బాపట్ల, గ్రామం : కొడవలిపాలెం.
సర్వే నెం.290/6 - విస్తీర్ణం : ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.290/1బి-విస్తీర్ణం : 0.23 సెంట్లు, సర్వే నెం.290/7-విస్తీర్ణం : ఎ.4.70 సెంట్లు, సర్వే నెం.512/1-విస్తీర్ణం : ఎ.4.30 సెంట్లు
ఆస్తి వివరణ : ఆం.ప్ర. లోని చీరాల తాలూకా లోని కొడవలిపాలెం లోని ఎ.10.43 సెంట్లు విస్తీర్ణం గల మెట్ట వ్యవసాయ భూమి. (సర్వే నెం.290/6 లోని ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.290/1బిఎ.0.23 సెంట్లు, సర్వే నెం.290/7 లోని ఎ.4.70 సెంట్లు మరియు సర్వే నెం.512/1 లోని ఎ.4.30 సెంట్లు)
"బి" షెడ్యూలు లోని ఐటమ్ నెం.1 లో వివరించిన మద్రాస్, సౌకర్‌పేట, సబ్ రిజిస్ట్రీ యొక్క పార్టీషన్ డీడ్ నెం. : 782/1953 ప్రకారం 5వ ప్రతివాది యజమాని గా ఉన్నారు.

01 ఆగష్టు, 2023న విశాఖపట్నం వద్ద ఈ ట్రిబ్యునల్ సీల్‌తో నాచే స్వయముగా ఇవ్వబడినది.

(బి.యస్.యస్.వి.యస్.కె.బంగార్రాజు
రికవరీ ఆఫీసర్ - 2, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం